# స్మృతి

**—పి. సూర్యం**

ఉదయం పదకొండు కావస్తోంది. క్షణ క్షణానికీ ఎండ తీవ్రమౌతోంది. అరగంట నుండి బస్‌కోసం నిరీక్షిస్తున్నాను రోడ్డు మీద వాహనాలు రివ్వు రివ్వుమంటూ దూసుకుపోతున్నాయి. ఈ హైద్రాబాద్ నగరంలో కూడా బస్సులు సమయానికి రావడం లేదేమో అనుకున్నాను. ఇంతలో ఒక మోటారు సైకిల్ రివ్వుమంటూ వచ్చి నా ముందు నిలిచింది మొదట ఎవరికోసమో అనుకున్నాను. కాని తీరా ఆ మోటారు సైకిలు మీదనున్న వ్యక్తిని చూసేసరికి ఊహించని విధంగా ఆ ప్రమిత్రున్ని చూడగానే కలిగే సంతోషంలో కాసేపు నేనేమీ మాట్లాడలేక పోయాను

ఇంతలో అతనే "ఏమోయ్! మా యింటికి రాకుండానే ఊళ్లో తిరుగుతున్నావేం!" అన్నాడు.

అతని పలకరింపుతో ఇహ లోకానికొచ్చిన నేను,

"ఏదీ నీవు సరైన అడ్రస్ వ్రాయందే మీ ఇల్లు ఎలా తెలుసుకోవడం. నెల క్రితమే నీవు హైదరాబాద్ ట్రాన్స్‌ఫర్ అయ్యావని తెలిసింది కాని నీవు ఒక్క ఉత్తర మైనా వ్రాయలేదు" అన్నాను.

"సారీ బ్రదర్! కమాన్, కూర్చో" అంటూ నాకు చోటుచేసాడు నేను వెనక వైపు కూర్చుంటూ" కోర్టుకు పోనివ్వ" మన్నాను మోటార్ సైకిల్ స్టార్ట్ చేసి కోర్టు వైపు దారితీసాడు.

*

కోర్టు పని పూర్తి చేసికొనే సరికి సాయంత్రం నాలుగయింది, తిన్నగా ఇంటికి చేరుకున్నాం. గుమ్మంలోనే ఎదురయింది లక్ష్మి "ఏమన్నయ్యా! బాగున్నావా! సుశీల, బాబు క్షేమంగా ఉన్నారా", అంటూ పరామర్శించింది

"ఆ! అంతా క్షేమంగా ఉన్నారమ్మా, పిల్లలేరీ, కనిపించరే."

"పెద్దవాడు స్కూలునుండి ఇంకా రాలేదన్నయ్యా! చిన్నవాడు లోపలున్నాడు తీసుకొస్తాను" అంటూ వెనక్కి తిరిగింది. అంతలో వాడు వాళ్ళ నాన్న బూట్లు కాళ్ళకి వేసుకొని నడవలేక, నడవడానికి శతవిధాల ప్రయత్నిస్తూ మా వైపే వస్తున్నాడు

గుమ్మంలో నన్ను చూడగానే, కొత్త వ్యక్తి ముందు బూట్లతో నడవలేకేపోతున్నానే అనే సిగ్గుతో కాబోలు ఏడ్వటం మొదలెట్టాడు. వాడి అవస్థ చూసే సరికి నేను నవ్వకుండా వుండలేకపోయాను. ఇంతలో మోటార్ సైకిల్ పార్కుచేసి రాజేశ్వర్ కూడా వచ్చేశాడు ఇద్దరం నవ్వుతూ వెళ్ళి సోఫాలో కూర్చున్నాం. లక్ష్మి 'కాఫీ తెస్తానంటూ" బాబును తీసుకొని లోపలికి వెళ్ళింది.

నా దృష్టి ఎదురుగా గోడమీద అరటావు సైజులో పూలమాలచే అలంకరించబడి వున్న ఫోటోపై పడింది అంతే! ప్రక్కనే బాంబు ప్రేలినట్లు షాక్ తిన్నాను. నా హృదయం ఎవరో తొలుస్తున్నట్లు బాధగా మెలికలు తిరిగిపోతోంది ఫోటోలోని నా ప్రాణస్నేహితుడు డా॥ రమేశ్ "సూర్యం! నా చావుకు నీవే మాత్రం బాధ్యు

దవు కావు బాధపడకు" అని నన్ను ఓదారుస్తున్నట్లుంది. నాకు తెలియకుండానే కళ్ళనుండి రెండు కన్నీటి బిందువులు నా చాతిపై పడ్డాయి. అది గమనించినరాజేశ్వర్ "టేకిట్ ఈజీ బ్రదర్" అంటూ నా భుజంపై చేయి వేసాడు. ఇక అక్కడ కూర్చోలేకపోయాను తాను ఎప్పుడూ నవ్వుతూ అందర్నీ నవ్విస్తూ, పేద ప్రజల ఆరోగ్య సంరక్షణమే ధ్యేయంగా యెంచి సర్వ సుఖాలను త్యాగం చేసి నిస్వార్థంగా ఎక్కడో కుగ్రామాలలోని పేద ప్రజల ప్రాణాలను మృత్యువుతో పోరాడి కాపాడే ఒక పేరు ప్రఖ్యాతులు పొందిన డాక్టర్ చావుకు నేనెంత బాధ్యుడను అనుకుంటూ వికలమైనమనసుతో ఆరుబయట మల్లెపందిరిక్రింద వాలుకుర్చీలో చతికిల బడ్డాను

మల్లె పందిరి గుండా ముఖంపై పడుతున్న ఆ ఎర్రని కిరణాల్ని భరించ లేక కళ్లు మూసుకున్నాను ఎంత మరచిపోవడానికి ప్రయత్నిస్తున్నా గతం మెల్లగా జ్ఞాపకం రాసాగింది

* * *

అవి మేము కాలేజీలో చదువుకునే రోజులు. చిన్న నాటినుంచి. ముగ్గురం కలిసి చదువు కోవడం వల్ల ఒకే పాదులో నాటిన మొక్కలు పెరిగిన కొలది అల్లుకుపోయినట్లు మా స్నేహం దినదినాభివృద్ధి చెంది ఒక అనుబంధంగా మారి పోయింది.

డాక్టర్ వృత్తియే పవిత్రమైనదిగా యెంచిన రమేశ్ మెడిసిన్‌లో చేరాడు, పారిశ్రామికంగా దేశానికి శక్తి వంచన లేకుండా సేవచేయాలనే సంకల్పంతో రాజేశ్వర్ ఇంజినీరింగ్‌లో చేరాడు నేను మాత్రం కాలేజి చదువు మధ్యలోనే మానేసి సరిగా సేద్యం చేయించే వాళ్లేలేక బీడు పడిన మా పొలాలను ఆదర్శవంతంగా సాగుచేయాలనే కోరికతో వ్యవసాయం మొదలెట్టాను.

## జగమే మాయ

—అదృష్ట దీపక్

అశ్లీలం, అసహజత్వం కలిసి
తెలుగు సినిమాలై అవతరిస్తున్నాయి।
అసభ్యతనూ, జుగుప్సనూ
సాంకేతిక విలువలుగా
చెలామణీ చేస్తున్నాయి,
జాతిసంస్కృతి నడుంవిరగొట్టి
జనం ఆలోచనల్లోకి
మత్తుమందు ఎక్కిస్తున్నాయి।
అయినా అదేం చిత్రమో కానీ
ప్రజలకోసమే తీస్తున్నారట
ప్రొడ్యూసర్లంతా సినిమాలు॥

చదువు పూర్తిచేసి రాజేశ్వర్ ఇంజనీర్‌గా నిజామాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. రమేశ్ డాక్టర్ పట్టా పుచ్చుకుని అతని ఆశయం ప్రకారం వరంగల్ జిల్లాకు ఎనభై మైళ్ళ దూరంలో ఎలాంటి వైద్య సౌకర్యం లేని అడవి ప్రాంతంలోని పల్లెటూళ్ళ మధ్య సొంత హాస్పిటల్ కట్టించి ప్రాక్టీస్ మొదలెట్టాడు

ఈలోగా నేనూ వ్యవసాయం చేయడంలో కొంత పేరు సంపాదించాననే చెప్పాలి

ఒకరోజు పొలాని కెళ్ళిన నేను చీకటిపడే వేళకు ఇంటికి చేరుకున్నాను వరండాలో ఎవరో ఒక అందమైన యువతి గోడలకు తగిలించి ఉన్న చిత్రపటాలను తదేకంగా చూస్తోంది. ఆమె అందానికి ముగ్ధుడనై ఆమెనేచూస్తూ పరిసరాల్ని మరచిపోయాను.

మేలిమి బంగారురంగు శరీరం, పూర్తిగా

ఎ మూసలు అవి అయినాయి. వాటిని ద్విగుణీకృతం చేస్తున్న నవయవ్వనం, మామూలు నేతచీర కట్టుకోవడం వల్ల అనుకుంటాను లైటు కాంతిలో ఆమె అందం మరింత కొట్టవచ్చినట్లు కనబడుతోంది అలా ఎంతసేపు నిలుచున్నానో గాని "సుశీ", అనే పిలుపుతో ఉలికిపడి ఈ లోకంలో కొచ్చి పడ్డాం ఇద్దరం గిరుక్కున వెనక్కి తిరిగిందామె ఎదురుగా నేను కనిపించే సరికి కలవరపాటుతో పరుగెడుతూ గబ గబా మా ప్రక్క వాటాలోకి వెళ్ళిపోయింది

అప్పుడుగాని జ్ఞాపకం రాలేదు, ఉదయం అమ్మ చెప్పిన మాటలు "ఒరేయ్! ప్రక్క రెండు గదులు అద్దెకిచ్చామురా! వాళ్ళు ఇవాళే వచ్చి చేరతామన్నారు. ఏమిటి నీ ఉద్దేశ్యం" అంది

ఎందుకమ్మా ఎవరైనా ఉండుపులోస్తే మనిషిబ్బందిగా" అన్నాను.

ఆ తర్వాత నేనేమీ పట్టించుకోలేదు ఈ విషయం ఐనా ఒక యువతి అందమైన అమ్మాయి యింట్లో ఉండడం ఎవరికి మాత్రం యిష్టం ఉండదు! ఆమె అందాన్ని నెమరువేసుకుంటూ లోపలికి నడిచాను

ఆ రోజుల నుండి సుశీలను మాట్లాడించాలని ఎంతో ప్రయత్నించాను. కాని ఆమె నాకా అవకాశం యివ్వకుండా నన్ను చూడగానే దూరంగా తప్పుకునేది

ఒకరోజు వాళ్ళ గురించి అమ్మ దగ్గర ప్రస్తావించాను ముందే ఒక్క విషయం అడిగితే నాలుగు విషయాలు ఆపకుండా చెప్పుకుపోయే మనస్తత్వం ఆమెది నేను అడిగిందే తడవుగా వాళ్ళ కుటుంబ విషయాలన్నీ చెప్పడం మొదలెట్టింది

"వాళ్ళది కరీంనగర్ జిల్లాలో ఏదో పల్లెటూరు వాళ్ళ నాన్నగారు బ్రతుకున్న రోజుల్లో చాలా బాగా బ్రతికినవాళ్ళే మీ నాన్నగారి తరపున కొద్దిగా దూరపు బంధుత్వం కూడా వుంది. పాపం సుశీల తండ్రి జగన్నాధంగారు చనిపోయి రెండేళ్ళు కావస్తోంది. జగన్నాధంగారికి ఒక కొడుకు, ఒక కుమార్తె. కొడుకు మోహన్ పచ్చి త్రాగుబోతు తండ్రి చనిపోయిన సంవత్సరం లోగానే వాళ్ళ పొలాలన్నీ అమ్మేసి త్రాగుడుకు యితర వ్యసనాలకు తగలేశాడట! మొన్నీ మధ్యనే అప్పులెక్కువై ఇల్లూ, మిగిలిన కొద్ది స్థలం కూడా బేరం పెట్టాశట! తల్లి జానకమ్మ చేసేది లేక కూతుర్ని వెంటబెట్టుకొని ఇక్కడికొచ్చేసింది పాపం జానకమ్మ కొడుకు మీది బెంగతో రోజు రోజుకు నీరసించి పోతోంది. దానికితోడు పెళ్ళి కావలసిన పిల్ల ఇంట్లో ఉంది. నిన్నరాత్రి మీ నాన్నగారితో సుశీలకేదైనా సంబంధం చూడమని చెబుతోంది" అంటూ పూర్తిచేసి "ఆ అమ్మాయి నుదుట ఎలా వ్రాసి ఉందో ఏమో పాపం!" అనుకుంటూ వంటింట్లో కెళ్ళింది

అంతా విన్నాక "సుశీలను నే నెందుకు వివాహం చేసుకోగూడదు" అనే ఆలోచన రాకపోలేదు కాని ఆమె సంస్కారం చూస్తుంటే నా ఉద్దేశం అమ్మతో చెప్పేకంటే ముందు ఆమె అభిప్రాయమేమిటో నేరుగా ఆమెనే అడిగి తెలుసుకోవడం మంచిదనిపించింది అవకాశం కోసం ప్రతి రోజూ చూస్తూనే ఉన్నాను.

ఆ రోజు కాస్త చీకటి పడ్డాక ఇంటికి వచ్చాను ఇంట్లో లైట్లు వెలగడం లేదు. ఎవరూ ఇంట్లో ఉన్న అలికిడి లేదు. వెళ్ళి వరండాలో లైటు వెలిగించి తలుపు తెరుస్తున్నాను.

ఇంతలో "ఏమండీ! కాళ్ళు కడుక్కొస్తారా? అన్నం వడ్డిస్తాను" అంటూ వచ్చింది సుశీల ఇది నిజమా? క్షణంసేపు నమ్మలేకపోయాను

"అమ్మ ఎక్కడికి వెళ్ళింది?" అడిగాను.

"రామాలయంలో హరికథ చెబుతున్నా

రట అమ్మ, అత్తమ్మ, మామయ్య అంతా వెళ్ళారు"

'మరి మీ రెళ్ళలేదేం?'

"నే వెళ్తే మీకు అన్నం ఎవరొడ్డిస్తారండీ"

"మీ రొచ్చేంతవరకు కాచుకునేవాణ్ణిగా. సరే! వడ్డించు" అంటూ బావివైపు దారి తీశాను

ఒకవైపు ఏకాంతంగా మాట్లాడే అవకాశం దొరికినందుకు సంతోషంగానే ఉంది ఎలా మొదలుపెట్టాలా అని ఆలోచిస్తూ లోపలి కొచ్చేసరికి కంచంలో అన్నంపెట్టించి ప్రక్కనే నుంచుంది సుశీల

"మీరు వడ్డించుకోండి ఇద్దరం కలిసి భోంచేద్దాం" అన్నాను —

"అబ్బే నే నిప్పుడే తిన్నానండి" అంది

"లేదు నాకు వడ్డించకుండానే మీరు తిన్నారంటే నేన్నమ్మను. ప్లీజ్ కొంచెం తినండి" అన్నాను

ఇక తప్పదనట్లు తనూ పళ్ళెంలో కాస్త అన్నం పెట్టుకుని ప్రక్కనే కూర్చుంది. మౌనంగా భోంచేస్తున్నాం. ఏదో అడగాలను కుంటూనే అడగలేక పోతున్నాను.

"సుశీలా గారూ! ఏమీ అనుకోకపోతే మిమ్మల్ని ఒక విషయం అడగాలను కుంటు న్నాను" అన్నాను చివరికెలాగో ధైర్యం చేసి

మౌనంగా భోంచేస్తున్న సుశీల తలయెత్తి ఏమీ అర్థం కానట్టు చూసింది నావైపు.

"అహా! మీకేమీ అభ్యంతరం లేకపోతేనే" అంటూ నసిగాను.

"అభ్యంతర మేముంటుంది? అడగండి" అంది చేయికడుగుతూ.

—"అరెరే, అప్పుడే లేచారేం?" అన్నాను

'నాకు సరిపోయిందిగాని ఏమిటి మీరడగ దలచు కున్నది" అంది.

"అడగమంటారా?"

"ఊఁ"

'నేను మిమ్మల్ని వివాహం చేసుకోవా లనుకుంటున్నాను." అందుకు మీ ఉద్దేశం ఏమిటి?' ధైర్యం చేసి అడిగేసాను

"ఏమిటండీ మీరనేది?" తొట్రుపాటుతో అంది నమ్మలేనట్లుగా

"నిజం సుశీలగారూ! నేను మిమ్మల్ని మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. వివాహం చేసుకోదలిచాను మీకేమైనా అభ్యంతరమా?' అన్నాను

అభ్యంతర మేముందండీ. అదే నిజమైతే నా అదృష్టంగా భావిస్తాను" అంది తను మరో లోకంలో ఉన్నట్లు.

"చాలు సుశీలా! ఆ మాట చాలు" అన్నాను సంతోషంగా చేయి కడుగుతూ.

"అయ్యయ్యో! క్షమించండి మాటల్లో మీకు అన్నం పెట్టడమే మర్చిపోయాను" అంది బాధ పడుతున్నట్లు

"లేదు సుశీలా! అన్నానికిక చోటులేదు. నీ మాటలతో కడుపు నిండిపోయింది." అంటూ లేచాను

ఆ రాత్రి జీవితంలో ఏదో గొప్ప పని సాధించినంత తృప్తిగా నిద్రపోయాను

• • •

మరునాడు ఉదయం మామూలుగా పొలానికి బయలుదేరాను పొలం చేరేసరికి కుడి వైపు కంపచెట్టు నీడలో పొలం గట్టుమీద కూర్చుని ఉన్నారు నాన్నగారు. ప్రక్కనే నిలుచున్న పాలేరు కొమరయ్యతో యేదో చెబుతున్నారు నేను పంపు ఆన్ చేసి బయటి కొచ్చేసరికి నాన్నగారు నీరు మెట్టదోయలకు మళ్ళించమని కొమరయ్యను పురమాయిస్తు న్నాడు తర్వాత నన్నుద్దేశించి "ఒరేయ్ సూర్యం! ఒకవైపు ముహూర్తపు రోజులు దగ్గర పడుతున్నవి మీ అమ్మేమో నన్ను

(మిగతా 41 వ పేజీలో)

# స్మృతి

(23 వ పేజీ తరువాయి)

కాదేపనిగా ఒత్తిడి చేస్తోంది నీకు సంబంధాలు వెతకమని। మరి నీ ఉద్దేశమేమిట్రా" అన్నాడు

"నా పెళ్ళి కిప్పుడేం తొందరొచ్చింది నాన్నా" అన్నాను.

"మా నాన్నగారు నన్నడిగిన రోజున మొదట నేనూ ఇదే సమాధాన మిచ్చాను రేరా। అదిసరే....మనింట్లో వుండే, సుశీల। ఆ అమ్మాయి గురించి నీ అభిప్రాయమేమిట్రా?" అన్నాడు.

ఊహించిన ఈ ప్రశ్నకు ఏం సమాధానం చెప్పాలో తోచక తికమక పడ్డాను. "ఏం ఉంది నాన్నా। మంచితనం, సంస్కారం గల అమ్మాయి." అన్నాను

"దానికి తోడు అందం కూడా వుంది. పెళ్ళాడదల్చుకున్న అమ్మాయిలో యింత కన్నా చూడవలసిన గుణాలు ఏమున్నాయిరా?" అన్నాడు.

"అంటే .... మీ రనేది?"

"అవునురా. సుశీల లాంటి పిల్ల ఎన్ని సంవత్సరాలు వెదికినా మనకు లభించదు. నా మాట విని సుశీలను వివాహం చేసుకో." తేల్చేశాడు

ఇంత త్వరగా సమస్య పరిష్కారమౌతుందని ఊహించని నేను సంతోషంతో మాటరాక అలాగే నిలబడ్డాను.

"ఏమంటావ్?" అంటూ మళ్ళీ రెట్టించారు.

"అలాగే నాన్నా। మీ యిష్ట ప్రకారమే కానివ్వండి" అంటూ పొలంలోకి నడిచాను.

వరి కోత లొచ్చాయి ఒక రోజు నాన్నగారు నన్ను పిలిచి "సూర్యం। రేపు రామా

# వైద్య సలహాలు

—డా॥ జొన్నలగడ్డ వీరాస్వామి.

ప్ర: పి. బి. మంగారావు, తుని. నాకు జ్ఞాపకశక్తి చాలా తక్కువ ఎందుకో కారణం తెలియడం లేదు. దయచేసి సలహా ఇవ్వండి.

జ: తెలివి తేటలు, జ్ఞాపక శక్తి ఒకరి సొత్తుగాదు. ఏ విషయంలో నన్నా శ్రద్ధ, అనేది ఉంటే అసాధ్యమైంది లేదు.

పాశ్చాత్య దేశాల్లో, పుట్టుకతోనే తెలివి తక్కువ (ఇంబిసైల్స్) యినవారికి ప్రత్యేక విద్యాలయాలు తెరచి వాంచే, "యు మె" ఏల్లో ఉత్తీర్ణుల య్యేటట్లు చేస్తున్నారు.

ప్ర: ఎ. నాగవాణి, నా రెండ్ల. నాకు కుడికన్ను రెప్ప లోపలి భాగంలో కురుపులు లెగుస్తాయి. మందులు వాడితే వాపు తగుతూ, కురుపుల్లా వుంటాయి. కొద్దిరోజులకు మళ్ళీ లెగుస్తాయి. ఏం చేయవలేను?

జ: ఒక్కొక్క సారి ఇవి మందులకు ఎదురుతిరుగుతాయి

"ఆటో వాక్సిన్" ప్రయత్నం చేయండి. ఈ "వాక్సిన్" కొరకు గుంటూరు మెడికల్ కాలేజిలో. "మైక్రోబయాలజి" డిపార్టుమెంటులో భోగట్టాచేయండి.

బి) శరీరంపై రోమముట ఎక్కువుగా ఉంటే చేయవలసిన దేంటి?

జ: వాటి వలన ఇబ్బంది లేనిచో, ఏమి చేయనవసరం లేదు.

పురంలోని మన పొలం కోతపడుతున్నారట. ఈ రోజే నువ్వు వెళ్ళి కుప్పలు నూర్చాక మన వాటా కొచ్చే ధాన్యం బండ్ల కెత్తించు కురా" అన్నాడు

నేను వెంటనే ప్రయాణమై అమ్మకోసం చూశాను చెప్పి పోదామని అమ్మ కనిపించ లేదు ఎటు వెళ్ళిందో అనుకుంటూ నిలు చున్నాను ఇంతలో అమ్మ వచ్చేసింది

"ఎటెళ్ళావమ్మా" అనడిగాను

"జానకమ్మకు జ్వరం వచ్చిందని బాబూ చూశొస్తున్నా."

"జ్వరం వచ్చిందా? డాక్టర్ని పిలిచారా?"

"ఆ! వచ్చాడు బాబూ! ఇంజక్షన్ ఇచ్చి వెళ్ళాడు."

"సరే. నేను రామాపురం వెళ్తున్నా నమ్మా పది రోజుల్లో తిరిగొస్తాను"

"సుశీలతో చెప్పావా?"

"లేదమ్మా ఈ పరిస్థితిలో నేను ఊరెళ్తున్నానని చెప్పడం బావుండదు. నువ్వే చెప్పమ్మా త్వరగానే వస్తానని"

"సరే త్వరగా వచ్చేయ్"

"అలాగేనమ్మా" అంటూ బయలుదే రాను

* * *

ఎంత త్వరపడ్డా యిల్లు చేరుకునే సరికి పదిహేను రోజులయింది. నన్ను గుమ్మంలో చూడగానే మొహం దించేసుకున్నారు నాన్నగారు అమ్మ వరండాలో కూర్చున్న దల్లా లేచి లోపలికెళ్ళింది. నాకేమీ అర్థం కాలేదు కాళ్ళు కడుక్కుందామని బావి వైపు వెళ్ళాను ఎదురుగా సుశీల వాళ్ళింటికి తాళం వేసి ఉంది ఎందుకో ఒక్కసారిగా నా మనసు ఏదో శంకించింది వెనక్కి తిరిగి గబగబా అమ్మ దగ్గ కొచ్చాను

"ఏమైందమ్మా? సుశీల వాళ్ళెక్కడి కెళ్ళారు" అనడిగాను.

"ఏం చెప్పను బాబూ అంటూ కన్నీళ్ళు పెట్టసాగింది

"అసలేం జరిగిందో చెప్పమ్మా' అన్నాను ఆత్రుతగా

జరుగగూడనిదే జరిగింది బాబూ జానకమ్మ చనిపోయింది."

"ఎప్పుడు" అన్నాను నమ్మలేనట్లుగా.

"రెండు రోజుల క్రితమే పాపం నీవు ఊరెళ్ళేప్పుడు వచ్చిన మాయదారి జ్వరం ఎన్ని మందులు ఇచ్చినా పెరిగిందే కాని తగ్గ లేదు చివరికి మొన్న తెల్లవారు ఝామున "మోహన్ మోహన్ " అంటూ కొడు కునే పలవరిస్తూ చనిపోయింది వెంటనే నాన్నగారు మనిషిని పంపి మోహన్ని పిలి పించారు ఆయన, ఈ రోజుతో మూడవ రోజు కర్మకూడా అయిందనిపించి ఎంత వారించినా ఎంత నచ్చచెప్పడానికి ప్రయ త్నించినా వినిపించుకోకుండా సుశీలను వెంట తీసుకొని, ఇంత క్రితమే వెళ్ళి పోయాడు" అంది కన్నీళ్ళు తుడుచుకుంటూ


"అయితే బస్ స్టాండ్ లో ఉండొచ్చమ్మా వెళ్తొస్తాను" అంటూ బయటకు పరిగెత్తాను.

బస్ స్టాండంతా కలియ తిరిగాను. కాని వారి జాడ కనిపించ లేదు చివరికి ఊహూ రంటూ ఇల్లు చేరుకున్నాను ఉదయమే సుశీల వాళ్ళ స్వంత ఊరు వెళ్ళాను అక్కడ తప్పకుండా ఉంటారని కొండంత ఆశతో బయలు దేరిన నాకు నిరాశే ఎదురయింది. నిస్పృహతో వెనక్కి మళ్ళాను అప్పటి నుండి సుశీల జాడ కోసం ప్రయత్నిస్తూనే ఉన్నాను ఎందుకో సుశీల తప్పక కని పిస్తుందనే ఆశ నాలో చావ లేదు

ఇలా సంవత్సరం గడిచి పోయింది ఈ మధ్య మా అమ్మ "బాబూ, నువు రోజు రోజుకు చిక్కి పోతున్నావు. ఒక సారి డాక్టర్ కు చూపించుకోరా", అనడం మొద లెట్టింది

"కనీసం ఇక్కడ డాక్టర్లను కలుసు

# ఆరోగ్యనిధి



డా. ఎన్. ఆంజనేయులు

## 11. ఏది ఏమైనా....

ఎప్పుడో ఒకసారి విరోచనాలయితే అజీర్తివల్లనో, మందం చేసో అని సరిపెట్టుకొని ఏ మాత్రలో వేసుకుంటే సరిపోతుంది. చాలా మంది విరోచనాలవుతుంటే డాక్టర్ని సంప్రదించరు, స్వంత వైద్యంతో కాలం గడుపుతుంటారు. తరుచుగా విరోచనాలవటం కడుపు నొప్పి రావటం జరిగితే డాక్టరు సలహా పాటించటం అవసరం. ఎంచేతంటే విరోచనంలో "ఎన్ టెమీబా" అను జీవుల వల్ల తరచు విరోచనాలవుతుంటాయి. అశ్రద్ధ చేస్తే ఈ సూక్ష్మ జీవులు "లివర్"కు చేరి అది పెరగడానికి దోహదం చేస్తాయి. ప్రేవులు తమ చర్యను సక్రమంగా కొనసాగించలేవు. లివర్ చెడక ముందే మందులు వాడుకుంటే ప్రమాదమేమీవుండదు. మల పరీక్ష చేయించుకొని తగిన మందులు డాక్టరు సలహా ప్రకారం వాడుకోవాలి. ఒక్కొక్కసారి ప్రేవుల్లో "టుబెర్కుల్" క్రిములు చేరినా అలా తరచు విరోచనాలవుతుంటాయి. రక్త పరీక్ష చేసి వ్యాధిని నిర్ణయించవచ్చు. పై రెంటిలో కారణమేదయినా మొదటి దశలో వైద్యం చేయించుకోవటం ఉత్తమం. అశ్రద్ధ చేస్తే అనవసరపు శ్రమ, అధిక వ్యయము తప్పదు.

---

కోవడం ఇష్టం లేకపోతే 'రమేష్' ఉన్నాడుగా. అతని వద్దకైనా వెళ్ళరా. ఒకసారి' అంది.

చివరికి ఒకనాడు నాన్నగారు కూడా చెప్పడంతో బాల్య స్నేహితుణ్ణి చూసినట్లుంటుంది ఇటు అమ్మ కోరిక తీరుతుందనే ఉద్దేశ్యంతో బయలుదేరాను. నేను బస్ దిగి హాస్పిటల్ చేరుకునేసరికి మధ్యాహ్నం అయింది. రమేష్ ఇంకా పేషంట్స్‌ని చూస్తూనే ఉన్నాడు, నన్ను చూడగానే "హల్లో, మై ఫ్రెండ్ కమాన్, టేక్ యువర్ సీట్" అంటూ విష్ చేసాడు. నేను తిరిగి విష్ చే అతను చూపిన కుర్చీలో కూర్చున్నాను. పది నిమిషాల్లో పేషంట్స్‌ని పంపించే "ఆ! ఏమిటి విశేషాలు అమ్మా, నాన్న క్షేమంగా ఉన్నారా?" అంటూ కుర్చీలో నుండి లేచాడు.

"అంతా క్షేమమే. కాని ఒకటి మాత్ర లోపం ఉంది" అన్నాను నేనూ లేస్తూ.

"ఏమిటది" అంటూ ఆగిపోయాడు

"నీ పెళ్ళి విషయం" అన్నాను నే వెంటనే

ఇప్పుడప్పుడే నాకు వివాహం చేసుకో

లనిలేదులే, పద." అంటూ హాస్పిటల్‌ను అంటి పెట్టుకునేవున్న తన యింటివైపు దారి తీశాడు ఇంట్లోకి రాగానే ఇద్దరం స్నానం ముగించి భోంచేసాం. అరగంటసేపు మాట్లాడుతూ కూర్చున్న తరువాత "నీవు రెస్ట్ తీసుకో. నేను పేషంట్స్‌ని చూసి ఐదు గంటల కల్లా వచ్చేస్తాను" అంటూ బయలుదేరాడు. నేను లేచి మంచంలో అలా పడుకున్నాను ప్రయాణపు బడలిక వల్లనేమో వెంటనే నిద్రపట్టేసింది.

తిరిగి రమేష్‌వచ్చి లేపేవరకూ మెలకువ రాలేదు. లేచి డ్రస్ చేసుకొని అలా చేల వైపు బయలుదేరాం యిద్దరం.

చుట్టూ పచ్చనితోటలు మొక్కజొన్న చేలూ, వాటిపై నుండి వీచే చల్లని గాలి, అస్తమిస్తున్న సూర్యుడు. ఆత్రుతగా గూళ్ళకు చేరుకునే పక్షుల కిలకిలారావాలు ఎంతో ఆహ్లాదకరంగా మనోరంజకంగా వుందా వాతావరణం కొద్దిదూరం నడిచేసరికి అచ్చట ఒక తింపెలాంటి పచ్చిక బయలుంది దానికి మూడువైపులా మొక్కజొన్న చేలూ, వాటిపై నుండి అదోరకమైన కమ్మని వాసనగల గాలి వీస్తోంది.

రమేశ్ ఇక్కడ కాసేపు కూర్చుందామూ అన్నాను, అలాగే అంటూ కూర్చున్నాడు. రమేశ్. నేనూ అతని ప్రక్కనే కూర్చున్నాను మాకు మూడు వైపులా చేలు, ఎదురుగా ఊరు, ప్రక్కనే చెరువు చూడగలిగే హృదయముంటే ప్రకృతిలో ఎంత అందముంది? అని పించింది నాకు.

తెల్లని మంచులాటి మేఘాలను రకరకాల ఆకారాలుగా ఊహించుకుంటూ తదేకంగా ఆకాశం వైపు చూస్తూ కూర్చున్నాను

ఇంతలో ఒక స్త్రీ అన్నం మూట కావోలు చేతిలో పట్టుకుని గబగబా మా వైపే నడచి వస్తోంది. ఆమె మమ్మల్ని సమీపిస్తున్న కొలదీ ఆమెలో సుశీల పోలికలు కని పించాయి ఇంకా దగ్గరగా వచ్చింది అవును — అనుమానం లేదు ఆమె సుశీలే!

"సుశీలా!" అంటూ లేచాను

"ఆమె నీ కింతకు ముందే తెలుసా" అంటూ రమేష్‌కూడా లేచాడు

"అవును. రమెష్ నువ్విక్కడే ఉండు నేవచ్చి అంతా చెబుతాను" అంటూ అటు వైపు తిరిగాను అప్పుడే ఆమె గట్టుదిగి మాకు కుడవైపు ఉన్న చేనులోకి వెళుతోంది. త్వరగా నేనూ చేనులో ప్రవేశించాను. "సుశీలా" అని పిలుస్తూ, కొంత దూరం నడిచేసరికి ఎదురుగా "మంచె" కనిపించింది. దాని ప్రక్కనే నిలుచుంది సుశీల

"సుశీలా" అంటూ ఎదురుగా వెళ్ళి నిలుచున్నాను

నన్ను చూడగానే కొయ్యబారిపోయి పిచ్చిగా నమ్మలేనట్లు చూస్తోంది నావైపు. సుశీల ఎంతగా చిక్కిపోయింది మంచు ఆరని గులాబిలా వుండే సుశీల ఇప్పుడు వాడిపోయిన కలువకాడలా తయారయింది, అందుకేనేమో త్వరగా గుర్తు పట్టలేకపోయాను.

"ఏమిటి సుశీ! అలా చూస్తున్నావు. నేను సూర్యంని." అంటూ ఇంకాస్త ముందు కెళ్ళాను.

ఒక్కసారిగా భోరున ఏడుస్తూ నా మీద వాలి పోయింది.

"ఊర్కో సుశీ! నే వచ్చాగా, ఇక ఏడవకు" అంటూ ఓదార్చాను

కాని ఎన్నాళ్ళనుండి దాచిన కన్నీళ్ళో నా షర్టంతా తడిసి పోయింది.

ఇంతలో మా ప్రక్కనే ఎవరో కదిలిన అలికిడయింది, "ఎవరక్కడ" అన్నాను బిగ్గరగా.

"మా అన్నయ్య వస్తున్నాడేమో నండి"

అంటూ నా కౌగిలినుండి విడిపోయి కళ్ళు తుడుచుకొని దూరంగా నిలిచింది. ప్రక్కనుండి ఎలాటి సమాధానం రాలేదు.

"సుశీలా! మీ అన్నయ్య ఇక్కడేం చేస్తున్నాడు" అని అడిగాను

"ఈ ఊరి కరణంగారి వద్ద పాలేరుగా ఉన్నాడండి త్రాగడం మట్టుకు మానలేదు." అంటూ మొదట్నించీ చెప్పడం మొదలు పెట్టింది.

ఇంతలో "రేయ్! ఎవడ్రా నువ్వు? ఎన్నాళ్ళనుండి జరుగుతోందీ కథ?" అంటూ నా వైపు రాసాగాడు సుశీల అన్నయ్య మోహన్

అతని చేతిలో పెద్ద గొడ్డలి వుంది. కళ్లు చింతనిప్పుల్లా ఎర్రగా మండుతున్నాయి. చిత్తుగా త్రాగినట్లు తూలుతున్నాడు

"ఈవేళ నిన్ను ప్రాణాలతో వదలను" అంటూ గొడ్డలి పైకెత్తాడు ఆ పరిస్థితిలో అతన్ని ఎదిరించడం గాని, నిజం చెప్పి అతన్ని ఒప్పించడానికి ప్రయత్నించడం గాని వివేకమైన పని కాదనిపించింది నాకు అంతే గిర్రున వెనక్కి తిరిగి పరిగెత్తాను మోహన్ నన్ను తరుముతూ వస్తున్నాడు. కొంత దూరం పరిగెత్తగానే నా కాలి కేదో అడ్డుతగిలి పడిపోవడం, వెంటనే ప్రక్కనే వున్న వంపులోకి దొర్లిపోవడం క్షణంలో జరిగిపోయింది నిషాలో వున్న మోహన్ నన్ను దాటేసి పరిగెత్తుతూ పోయాడు. నేను లేచి నిలబడ్డాను

ఇంతలో "అమ్మా!" అనే రమేష్ చావు కేక వినిపించింది. విషయాన్ని ఊహించిన నేను రివ్వున రమేష్‌ను వదలి వెళ్ళిన స్థలానికి చేరుకున్నాను.

కాని అప్పటికే రమేష్ ప్రాణం ప్రకృతిలో లీనమైంది. పగిలిన తల నుండి ఇంకా రక్తం పచ్చని గడ్డిపై పడుతూనే ఉంది. శవం ప్రక్కనే గొడ్డలి పడేసిన మోహన్ చెరువువైపు పరుగెడుతున్నాడు శవాన్ని చూసిన నాలో పిచ్చిఆవేశం బయలుదేరింది. వెంటనే మోహన్ వెంటపడ్డాను

"పరిగెత్తి అలసి భయంతో వణికిపోతూ నాచేతికి చిక్కిన మోహన్‌ను చితక తన్నడం. పోలీసుల కప్పగించడం, ఆ తర్వాత జరుగ వలసిన తతంగ మంతా జరగడం, మోహన్‌కు యావజ్జీవ కారాగార శిక్ష పడడం జరిగిపోయింది"

రమేష్ శవాన్ని పోలీసులకు వదలిననేను సుశీలను వెంట బెట్టుకొని బయలుదేరాను

ఆ కాశంలో, తమ గుంపును కోల్పోయిన ఒక పావురాల జంట బరువైన గుండెలతో నెమ్మదిగా ఎగిరిపోతోంది

* * *

"ఇదిగో మామయ్యా కాఫీ!" అనే మాటలతో కళ్ళు తెరిచాను ఎదురుగా రాజేశ్వర్ కూర్చుని ఉన్నాడు. మా ప్రక్కన వాళ్ళ పెద్దబ్బాయి రెండు కాఫీ కప్పులతో నిలబడి ఉన్నాడు

"ఏం బాబూ ని పేరిమిటం"టూ కప్పు అందుకున్నాను

"నా పేరు ప్రభాకర్ మామయ్యా" అంటూ రెండవ కప్పు వాళ్ళ నాన్నకిచ్చి లోపలికెళ్ళాడు

"మీ అబ్బాయి పేరేం పెట్టారు?" అనడిగాడు రాజేశ్వర్ నన్నుద్దేశించి -

"రమేష్" అన్నాను వెంటనే.

కాఫీ సిప్ చేస్తున్నవాడల్లా విచిత్రంగా చూస్తుండిపోయాడు నా వైపు.

"అవును రాజేశ్వర్! వాడిని ఒక గొప్ప డాక్టర్ని చెయ్యడమే నా కోరిక. వాళ్ళమ్మ "సుశీల" కోర్కె కూడా అదే!" అంటూ లేచాను కుర్చీలోంచి.

★